**Singers:** R P Patniak **Music Director:** R P Patniak

ఎందుకో ఏమిటో తొలిసారి నా గుండెలో నీ ఊసులే మొదలాయనే ఈ వేళా..

ఎందుకో ఏమిటో నిదురింక రాదేమిటో కనుపాపలో కళ కాదుగా ఈ మాయా..

ఎపుడూ లేనిది నాలో అలజడి ఎవరు చెప్పలేదే ప్రేమనీ..

ఎందుకో ఏమిటో తొలిసారి నా గుండెలో నీ ఊసులే మొదలాయనే ఈ వేళా..

ప్రేమనే మాటకు అర్ధమే నాకు రాదే ఎవ్వరో చెప్పగా ఇప్పుడే తెలిసెనే

నీ జతే చేరగా నా కథే మారిపోయే లోకమే బొత్తిగా గుర్తుకే రాదులే

చినుకై చేరినా వరదై పోయెనే ఎవరూ ఆపలేరే ప్రేమనీ ..

ఎందుకో ఏమిటో తొలిసారి నా గుండెలో నీ ఊసులే మొదలాయనే ఈ వేళా..

గాలిలో వేలితో ఆశలే రాసుకోనా నీవనే ప్రేమని శ్వాసగా పీల్చనా

నీటిలో నీడలో నిన్నిలా చూసుకోనా ఊహలో తేలుతూ ఊసులే ఆడనా

లోకం ఎంతగా మారిందే ఇలా పగలే జాలువారే వెన్నెలా ..

ఎందుకో ఏమిటో తొలిసారి నాగుండెలో నీ ఊసులే మొదలాయనే ఈ వేళా ..

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy